

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం, 14 ఆగస్టు 2025

8 పేజీలు

### భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి

**లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి**
**ఏలూరు కలెక్టరేట్లో టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 1800 2331077, 9491041419తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
**విద్యుత్ శాఖ కంట్రోల్ రూమ్ నెంబర్ ఏలూరు: 9440902926, జంగారెడ్డిగూడెం డివిజన్: 9491030712**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పరిస్థితిని అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాకలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల దృష్ట్యా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు కలగకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏలూరుతో పాటు డివిజనల్ స్థాయిలో 24 గంటలపాటు పనిచేసేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ 1800 233 1077 టోల్ ఫ్రీ నెంబర్‌తో, 9491041419తో ఏర్పాటుచేయడం జరిగిందని,ఈ కంట్రోల్ రూమ్ లో విద్యుత్, వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న 108వాహనాల జాబితా,డ్రైవర్ల ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓని కలెక్టర్ ఆదేశించారు.పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని, గంటకి 60కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందని,ఈ దృష్ట్యా ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగ్స్,చెట్ల క్రింద,శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు దగ్గర నిలబడరాదన్నారు. పిడుగులతో

- తరువాయి 2లో..

## సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే రాధాకృష్ణ భేటీ



**తణుకు,మేజర్‌న్యూస్ :**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ బుధవారం భేటీ అయ్యారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం చాంబర్‌లో రాధాకృష్ణ కలిసి తణుకు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలు, నిధుల ఆవశ్యకత గురించి వివరించారు. తణుకు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను, మంజూరు కావలసిన నిధులపై సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే చర్చించారు.

### మాదకద్రవ్యాలను

## అరికట్టడం అందరి బాధ్యత

**ప్రతిజ్ఞలో ఎమ్మెల్యే బడేటి చంటి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కిషోర్**






**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నషాముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు సి.ఆర్ రెడ్డి కాలేజీ గ్రౌండ్స్‌లో జిల్లాయంత్రాంగం, ఎక్సైజ్ ఈగల్‌టీం పోలీస్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లాఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), ఎఎంసి చైర్మన్ మామిళ్లపల్లి పార్ధసారధి పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు,అధికారులు, తదితరులతో డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదంతో మాదకద్రవ్యాల వ్యతిరేక మాస్ ప్రతిజ్ఞను ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) చేయించారు. అనంతరం డ్రగ్స్ వద్దు బ్రో,సే నోటు డ్రగ్స్ అనే నినాధాలతో కూడిన లోగోలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టడం అందరి బాధ్యతని పేర్కొన్నారు. సమాజానికి చేటుచేసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కిందజిల్లాలో 2023ఆగస్టు 15న మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కార్యక్రమం

- తరువాయి 2లో..

### బల్లిపాడు సొసైటీ చైర్మన్‌గా

## విత్తంశెట్టి సత్తిబాబు ప్రమాణం



**త్రిసభ్య కమిటీని అభినందించిన ఎమ్మెల్యే రాధాకృష్ణ**

**అత్తిలి,మేజర్‌న్యూస్:** రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా సొసైటీ అభివృద్ధికి త్రిసభ్య కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు.



అత్తిలి మండలం బల్లిపాడు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడుగా విత్తంశెట్టి వెంకట సత్యనారాయణ (సత్తిబాబు), ఇతర డైరెక్టర్లు ప్రగడ శ్రీనివాస్, అరిగెల నరేష్‌ల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం బల్లిపాడులోని సొసైటీ కార్యాలయంలో ఘనంగాజరిగింది.

- తరువాయి 2లో..

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 08816 299181 ఏర్పాటు**
**అధికారులంతా ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలి – సెలవులు రద్దు**

**భీమవరం,మేజర్‌న్యూస్:** రానున్న 5రోజుల్లో జిల్లాలో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో అధికార యంత్రాంగమంతా అప్రమతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులంతా వారి ప్రధాన కేంద్రాల్లోనే ఉండాలని, ఏఒక్కరికి సెలవులు మంజూరు చేయడం జరగదని స్పష్టం చేసారు.నరసాపురం,మొగల్తూరు,ఆచంట మండలాల్లో అధికారులు ఎక్కువ దృష్టి పెట్టాలని, మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా చూడాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ప్రాణ,ధననష్టం జరగకుండా చూడాలని సూచించారు.ఆర్.డబ్ల్యు.ఎస్.



అధికారులు పైప్ లైన్లను తనిఖీ చేయాలనీ,మంచినీటి పైప్‌లు ఉన్నచోట డ్రైనేజి పైప్‌లులేకుండా చూడాలని, ప్రజలకు సురక్షితతాగు

- తరువాయి 2లో..

# సక్రమ ఎన్నికలు చూస్తే జగన్ రెడ్డికి అసూయ

**టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు**



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** మొదటినుంచి నియంత పోకడలతో ఉండే జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్య వ్యవస్థ అంటే విద్వేషం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు ఆరోపించారు. బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 30 సంవత్సరాల తర్వాత పులివెందుల గడ్డపై స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతుంటే ప్రజలందరూ స్వేచ్ఛ వాయువులతో నిర్భయంగా ఓట్లు వేయడానికి తండోపతండాలుగా వచ్చి వారికి భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుంటే తన నియంత సామ్రాజ్యం కూలిపోతుందనే భయంతో, అక్కస్సుతో జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి అవాకులు చవాకులు పేలుతున్నాడని పేర్కొన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా జగన్ మాటలు ఉన్నాయని, ప్రజాస్వామ్య వ్యవస్థ పై జగన్ మాట్లాడుతుంటే ఆయన పరిపాలన కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్న వేళ కనీసం ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు నామినేషన్లు కూడా దాఖలు చేయలేని పరిస్థితులు కల్పించి నామినేషన్ పత్రాలను లాక్కుని చించి వేసి వారిపై దౌర్జన్యాలు చేసిన నీచపు చరిత్ర అని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డిది అని ఈ సందర్భంగా తెలియజేశారు.తన తండ్రి సమకాలీకుడిగా ఉన్నటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వచ్చే ఎన్నికల్లో ఉండరని, ఇవే చివరి ఎన్నికలని కృష్ణా రామా అనుకుంటూ కూర్చోమని మాట్లాడడం వ్యక్తులు పట్ల వ్యవస్థల పట్ల అతనికున్న అసూయ భావం నియంత్రత్వం తెలియజేస్తున్నాయి అన్నారు. ముఖ్యమంత్రిని కనీస గౌరవం లేకుండా మాట్లాడడం జగన్ కి తగదని హితవు పలికారు. పులివెందుల ఒంటిమిట్ట ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థులు విజయదుందుభి మోగించడం ఖాయం అని వివరించారు.

# మాదకద్రవ్యాలను అరికట్టడం అందరి బాధ్యత

మొదటిపేజి తరువాయి

చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, వాక్ థాన్, ముఖ్యమైన శాఖల మధ్య క్రికెట్ పోటీలు గత రెండు సంవత్సరాల్లో నిర్వహించుకోవడం జరిగిందన్నారు. డ్రగ్స్ వినియోగం ఎక్కడైనా గుర్తించిన ఎడల వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో 1972, నషా ముక్త్ భారత్ అభియాన్ టోల్ ఫ్రీ నెం. 14446, నాటుసారా నిరోధానికి 14405 నెంబర్లను ఏర్పాటు చేశారన్నారు.జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ యువతను మాదక ద్రవ్యాలకు అలవాటు చేస్తే ఆదేశభవిష్యత్తు నాశనం అవుతుందని గ్రహించి పాకిస్తాన్ దేశాల పంజాబ్ రాష్ట్రాలకు మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తూ యువతకుమాదకద్రవ్యాలు అలవాటు చేస్తున్నాయన్నారు. మాదక ద్రవ్యాలను సేవించడం వలన సమాజానికి చేటు కలిగేలాగ యువత వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటూ మాదక ద్రవ్యాలను అలవాటుపడి శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం వలన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు మీరు నివసించే ప్రాంతాలలో మీరు చదువుకుంటున్నటు వంటి ప్రాంతాలలో ఎవరైనా మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారి సమాచారాన్ని 1972 కి లేదా డయల్ 112 కు సమాచారాన్ని అందించాలని ఎస్పీ కోరారు. మాదక ద్రవ్యాల రహిత ఏలూరు జిల్లాను ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన ఒకవ్యక్తికే కాకుండా ఆకుటుంబం, సమాజానికి చేటు తెస్తుందని పేర్కొన్నారు. అటువంటి డ్రగ్స్ జోలికి వెళ్లకుండా యువత బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. దేశ భవిష్యత్తుకు ఆధారమైన యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని,డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను గురించి వివరించి మాదకద్రవ్యాల రహిత జిల్లా గా తయారు చేయుట కొరకు విద్యార్థిని విద్యార్థులు పాటుపడాలని హితవుపలికారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి ఎన్. సూర్యచంద్రరావు , డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పాండు రంగారావు, ఈగల్ టీం ఆర్ ఎస్ ఐ ఉదయ భాస్కర్ ,విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి బి. రామ్ కుమార్, సెట్ వెల్ సిఇఓ కె. ప్రభాకరరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడి ఎం. ముక్కంటి, ఎల్ డిఎం డి. నీలాద్రి, డిపివో కె. అనురాధ, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, డిఎంహెచ్ఓ డా.పి.జె.అమృతం, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. జితేంద్ర, హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్రి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు,, ఏలూరు 3 టౌన్ ఎస్ఐ రాంబాబు,, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ లు, జిల్లా అధికారులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్**

**కొయ్యలగూడెం, రూరల్ మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మార్కెట్ యార్డ్ నందు అన్నదాన సుఖీభవ కార్యక్రమంనీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల రైతులుభారీగా చేరుకుని 100 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.

పోలవరం నియోజకవర్గం ,తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.బొరగం మాట్లాడుతూ అన్నదాతకు ఇచ్చిన హామీని మేము నెరవేర్చాం అన్నదా తలే మా ప్రథమ ప్రాధాన్యత అన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సంక్షేమానికి పట్టుబడి పనిచేస్తుందని ఆయన అన్నారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్రంలో ప్రతి రైతుకు 20000 రూపాయలు ఆర్థిక సహాయం.అందించామని, 48 గంటల్లోనే రైతు ఖాతాలలో పంట డబ్బులు జమ చేస్తున్నామని వివరించారు. మామిడి,పొగాకు,మిర్చి, రైతు కష్టాలు అర్థం చేసుకుని వారికి గిట్టుబాటు ధర దక్కేలాగా ప్రభుత్వం చొరవ చూపిందని చెప్పారు. పోలవరం పనులు చురుగ్గా సాగుతున్నాయి ఆయన తెలిపారు

అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. గ్రామంలో రైతులు ట్రాక్టర్లతో భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, నియోజకవర్గం పరిశీలకులు అనపర్తి.వెంకటనారాయణ,మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్ట




రామారావు మాజీ ఏఎంసీ చైర్మన్, బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, కొయ్యలగూడెం మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, కుక్కునూర్ మండలం పార్టీ అధ్యక్షులు ములిశెట్టి నాగు, వేలేరుపాడు మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్, కన్నాపురం పిఎసిఎస్ అధ్యక్షులు ఎం. వీర్రాజు, డిప్పకాయలపాడు పిఎసిఎస్ అధ్యక్షులు యనమదల దుర్గా మాధురి ప్రసాద్ , రామంజూపురం పిఎసిఎస్ అధ్యక్షులు కోనే శ్రీను , పరిమి రాంబాబు , మండల ప్రధాన కార్యదర్శి బొబ్బర చిన్నరాజు, కొయ్యలగూడెం టౌన్ పార్టీ అధ్యక్షులు జేష్ఠ రామకృష్ణ, గంగిరెడ్ల మేఘాలదేవి,చింతల వెంకటరమణ, గద్దే అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజి తరువాయి

కూడిన వర్షాలు నేపధ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇప్పటి నుంచే రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా రెవిన్యూ సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. . ప్రతి మండలం ప్రధాన కేంద్రంలో, డివిజన్ ప్రధాన కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది 24%ఇ%7 అందుబాటులో ఉండాలని తెలిపారు, పకృతి వైపరీత్యాల వల్ల ఎలాంటి నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండి ముందస్తుగానే పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. తమ్మిలేరు, బుడమేరు,ఏలూరు కాలువ ఉధృతంగా ప్రమాద పరిస్థితిలో ప్రవహించే అవకాశం ఉన్న దృష్ట్యా, ఆకస్మిక వరదల సమాచారాన్ని కింద ప్రాంతాల ప్రజలకు తెలియజేస్తూ అప్రమత్తం చేయాలన్నారు.కొల్లేరులోని ముంపు ప్రమాదంఉన్న ప్రాంతాలను గుర్తించి అందుకు తగిన విధంగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం గిరిజన ప్రాంతాలలో కొండవాగులు పొంగి ప్రవహించే అవకాశం ఉన్న దృష్ట్యా ఆ ప్రాంతాలలో ప్రజలు దాటకుండా అధికారులు సిబ్బందితో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి, గట్టి నిఘా పెట్టాలన్నారు. బలహీనంగా ఉన్న నదులు, చెరువులు, కాల్వ గట్లను పరిశీలించి వాటిని ఇసుక బస్తాలతో పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాలు, చెరువులలో స్నానాలు, చేపల వేటకు ఎవరూ వెళ్లకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేసి, గట్టి నిఘా పెట్టాలన్నారు. శనివారం నుండి ఉప్పుటేరు పై ఆక్రమణలు తొలగించేందుకు ఇరిగేషన్, రెవిన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. భారీ వర్షాల దృష్ట్యా వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి ముఖ్యంగా ఉద్యాన, తదితర పంటల ప్లాంటేషన్లు జరగకుండా రైతులకు అవగాహన పరచాలన్నారు. వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు రైతులకు తక్షణ సమాచారం ఇవ్వాలన్నారు.

## బల్లిపాడు సొసైటీ చైర్మన్‌గా విత్తంశెట్టి సత్తిబాబు ప్రమాణం

మొదటిపేజి తరువాయి

ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గతం నుంచి గ్రామస్తులు, రైతులు సహకారంతో సొసైటీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, ఇదే ఒరవడిని భవిష్యత్తులోను కొనసాగించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సొసైటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు అభివృద్ధే ధ్యేయంగా నూతనంగా ఎన్నికైన సత్తిబాబు కృషి చేయాలని కోరారు. బల్లిపాడు సొసైటీకి ఘన చరిత్ర ఉందని,దీనిని కాపాడి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కోరారు. రైతులకు అందవలసిన అన్ని సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రైతుల అభివృద్ధే ధ్యేయం : చైర్మన్ సత్తిబాబు**

బల్లిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి శక్తికి మించి కృషిచేస్తానని చెప్పారు. నాపై నమ్మకంతో ఈ పదవి ఎంపిక చేసిన ఎమ్మెల్యేకి ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. రైతులకు అవసరమైన రుణాలు, ఎరువులు అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్, అత్తిలి తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షుడు చందు, అత్తిలి మండలం టిడిపి సీనియర్ నాయకులు ఆనాల ఆదినారాయణ, ఎఎంసి వైస్ చైర్మన్ కడలి రామాంజనేయులు, నాయకులు, టీడీపీ నాయకులు,పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజి తరువాయి

నీరందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అత్యవసర మందులు, క్లోరిన్, బ్లీచింగ్ తదితర సామాగ్రితో సిద్ధంగా ఉండాలని తెలిపారు.పారిశుధ్యం బాగుండాలని, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు, ఇరిగేషన్ అధికారులు వర్షాలు తగ్గే వరకు జాగ్రత్తగా ఉండాలని క్షేత్ర స్థాయి పర్యవేక్షణలు చేస్తూ ఏదైనా సంఘటన జరిగితే వెంటనే చర్యలు తీసుకునేలా ఉండాలని తెలిపారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 08816 299181 ఏర్పాటు చేయడం జరిగిందని, 24/7 డ్యూటీలో సిబ్బంది ఉంటారని అత్యవసర సేవల కోసం ప్రజలు, అధికారులు కాల్ చేయాలని తెలిపారు., అత్యవసర సేవల కోసం ప్రజలు, అధికారులు కాల్ చేయాలని తెలిపారు.

# రాష్ట్రంలో 3.5 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోకి తీసురావడమే లక్ష్యం





**– రైతుసాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్ట్ అధికారి రాథోడ్ ప్రవీణ్**

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ఈసంవత్సరంలో రాష్ట్రంలోని 3.5లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంలోని తీసుకురావడమే లక్ష్యంగా రైతు సాధికార సంస్థ పనిచేస్తోందని రాష్ట్ర రైతు సేవాధికార సంస్థ ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రాజెక్ట్ అధికారి రాథోడ్ ప్రవీణ్ చెప్పారు. ద్వారకాతిరుమల మండలం గుండుగొలనుకుంట వద్ద ఉన్న బయో రిసోర్స్ సెంటర్ యూనిట్ లో ఎన్‌టిఆర్, ఏలూరు , కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల నుండి వచ్చిన 50 మంది బయో రిసోర్స్ సెంటర్ యజమానులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాథోడ్ ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయంలో సాగు విస్తీర్ణాన్ని పెంచే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. సర్వ మానవాళికి ఆరోగ్యాన్ని అందించే ప్రకృతి వ్యవసాయం వైపు రైతులందరూ మొగ్గు చూపేలా వ్యవసాయశాఖాధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో మరిన్ని బయో రిసోర్స్ సెంటర్ ఏర్పాటుచేసి రాష్ట్రస్థాయి నిపుణులైన రిసోర్స్ ట్రైనర్లు శిక్షణ అందించి వారి ద్వారా బయో రిసోర్స్ సెంటర్ యజమానులకు ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువుల వినియోగంలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. క్షేత్ర సందర్శన సమయంలో "ఏటీఎం" అనే 20 సెంట్ల నమూనాను చూపించగా, ఏడాది పొడవునా వ్యవసాయం ద్వారా ఆదాయం పొందగలిగే విధానాలను, అంతరపం టలు, పీఎండీఎస్, 365 రోజుల గ్రీన్ కవర్ (బయోమాస్ ద్వారా మట్టిని ఆరోగ్యంగా ఉంచడం) వంటి నమూనాలను ప్రదర్శించారు. అలాగే, ఔషధ మొక్కల ప్రయోజనాలు వివరించారు. శిక్షణా కార్యక్రమంలో ఏలూరు ప్రకృతి వ్యవసాయం డిపిఎం వెంకటేష్, బయో రిసోర్స్ సెంటర్ యజమానులు గోపాల్ కృష్ణ, వెంకటరత్నాజీ,డి పి యమ్ యు నుండి జతిన్ (కమ్యూనికేషన్ ఇంటర్న్),యస్ పి యమ్ యు బృందం సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్యాలు సాధించాలంటే వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఐసిడిఎస్ దుర్గ భవాని**



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాలు సాధించాలంటే పట్టుదల, కృషితో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మొగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గ భవాని అన్నారు. బుధవారం మండలంలోని సారవజడ్పీ ఉన్నత పాఠశాల వద్ద నిషా ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ఎంతో నమ్మకంతో ఉంటారని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటారని అన్నారు. వారి ఆలోచనలను నెరవేర్చాలన్న, జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలన్న క్రమ శిక్షణతో చదివి లక్ష్య సాధన వైపు ప్రయాణించాలన్నారు. అనంతరం చెడు వ్యసనాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం బాల నాగమణి, అంగన్వాడీ సిబ్బంది నాగలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేసిన విప్ నాయకర్



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ బుధవారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మొత్తం రూ 7,99,568 విలువైన చెక్కులు లబ్ధిదారులకు అందించారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న వారు ఆర్థికంగా మరిన్ని ఇబ్బందులు పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసినట్లు నాయకర్ తెల్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా విన్నా ప్రకాశ్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా విన్నా సూర్యప్రకాశ్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది నల్లిమిల్లి జోసెఫ్ తెలిపారు.బుధవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 143 మంది న్యాయవాదులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని జోసెఫ్ వెల్లడించారు.ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేసిన విన్నా ప్రకాష్‌కు 113 ఓట్లు లభించగా ఆయన పై పోటీ చేసిన రొక్కాల గ్లాడ్ స్టన్ కుమార్‌కు 29 ఓట్లు వచ్చాయన్నారు.అలాగే జూనియర్ కార్యవర్గ సభ్యులుగా పులపర్తి హర్షవర్ధన్,గోరింకల వినోద్ కుమార్,కొల్లాటి ఆదినారాయణ,కంభాల స్వర్ణ ఎన్నికయ్యారని ఆయన వివరించారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బూసి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా వైదాని నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా నక్కా ఆనంద్ బాబు, లైబ్రరీ కార్యదర్శిగా నారిన శ్రీనివాసరావు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల కార్యదర్శిగా రాయసం రాధారాణి, కోశాధికారిగా పూరిళ్ళ శ్రీనివాస్, మహిళా ప్రతినిధిగా గోపిరెడ్డి మణి, సీనియర్ కార్యవర్గ సభ్యులుగా తంగెళ్ళ వెంకటేశ్వరరావు, కొల్లా బత్తుల చంద్రశేఖర్, మహిళా కార్యవర్గ సభ్యులుగా ఓసూరి జ్యోతి మాంగల్య గతంలోనే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన వివరించారు.కొత్తగా ఎన్నికైన కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు కానూరి స్వామి నాయుడు, పోలిశెట్టి రఘురాం, పోలిశెట్టి నారాయణ స్వామి (బాబ్జీ), కామన బాల సత్యనారాయణ, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పోలిశెట్టి సూరిబాబు,ఇంజేటి జాన్ కెన్నెడీ,చల్లా దానయ్య నాయుడు, నూకల వెంకట సుబ్రమణ్యం, జె.సైమన్ విజయ్ కుమార్, అందే రాజా, అడబాల సుబ్రహ్మణ్యం,సరిపల్లి రామసత్తెయ్య అభినందించారు.

# మేము సైతం బృందం నిత్యావసర సరుకులు అందజేత



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** మేము సైతం బృందం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పేదలకు , ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తాన్ని అందిస్తోంది. ముదినేపల్లి మండలంలోని పెయ్యేరు గ్రామంలో వైఎస్ఆర్ కాలనీలో రావూరి వెంకట్రావు భార్య అమ్మాజీ కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న సంగతి తెలుసుకున్న బృందం సభ్యులు మొవ్వ ఫణీంద్ర నెలకు సరిపడా నిత్యావసర సరుకులు , బియ్యం , కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దాకరం సర్పంచ్ జాస్తి రాజా, భూపతి రవీంద్ర , పాస్టర్ ఉచ్చుల విజయ్ కుమార్ , మద్దా కోటేశ్వరరావు , నాగదాసి విజయ్ ,బందుల సాగర్ , స్వర్జన్ రాజు , బట్టగాని ఏసుదాసు , గంజి ధర్మరాజు, దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్య రహిత సమాజ స్థాపనే ధ్యేయం

**గంజాయి,మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పించిన సిఐలు రజిని కుమార్, శ్రీనివాస్**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దంటూ పోలీస్ అధికారులు బుధవారం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద యువతతో పాటు పుర ప్రముఖులు, రాజకీయ నాయకులచేత ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ వల్ల ఆరోగ్యంతో పాటు అందమైన జీవితం నాశనమవు తుందని, యువతను మాత్రమే కాకుండా ఆయా కుటుంబాలు రోడ్డున పడవేస్తుందని, డ్రగ్స్‌ను తరిమికొడదాం..యువతను కాపాడుదాం అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఏ దేశానికైనా యువశక్తి దేశం అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని నాశముక్త్ భారత్ అభియాన్ కింద ఐక్యమై సమాజం కుటుంబం స్నేహితులు మాత్రమే కాకుండా మేము కూడా మాదకద్రవ్య రహితంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ రూరల్ ఎస్సైలు పృథ్వి, సురేంద్ర,, ఏ ఎస్ ఐ లు మార్కింగం, కోదండ రామయ్య, బిజెపి నాయకులు జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, మల్లవోలు సురేష్, చెరుకూరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు తులా రామలింగేశ్వర రావు, శిడగం సురేంద్ర, పినిశెట్టి శ్రీనివాస్, బిట్ల లక్ష్మీనారాయణ, విన్నకోట గోపి, స్థానిక చైతన్య టెక్నో విద్యాసంస్థ సిబ్బంది విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, పుర ప్రముఖులు ప్రతిజ్ఞ చేశారు.

## పుట్టినరోజు వేడుక జరిగిన మరుసటి రోజే రోడ్డు ప్రమాదంలో బాలిక దుర్మరణం

**ట్రాక్టర్ ఢీకొట్టడంతో తల్లిదండ్రులకి గాయాలు**





**పాలకొల్లు/యలమంచిలి, మేజర్ న్యూస్:** యలమంచిలి మండలం, గుంపర్రు గ్రామంలో మోటార్ సైకిల్ పై వెళుతున్న తండ్రి,తల్లి కుమార్తె ను ట్రాక్టర్ బలంగా ఢీకొట్టడంతో కుమార్తె మృతి చెందగా, తండ్రికి తల్లికి గాయాలయ్యాయి. కుమార్తె అక్కడికక్కడే మరణించింది, మల్లుల తేజశ్రీ ఐదవ తరగతి చదువుతోంది, ముందు రోజు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని అందరితో ఉత్సాహంగా ఉన్న ఆమె మరుసటి రోజు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీటి పర్యంతం అయ్యారు, పోస్టుమార్టం నిమిత్తం ఆ బాలిక మృతదేహాన్ని పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎంపీడీవోలతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశం

### అభివృద్ధి పురోగతిని తెలియజేయండి
### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశం



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఉన్న సమస్యలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతి ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో జన సేన జిల్లా కార్యదర్శి, పోలవరం నియోజకవర్గ అధికార ప్రతినిధి గడ్డమ ణుగు రవికుమార్, నియోజకవర్గంలోని ఏడు మండలాల ఎంపీడీవోలు, జనసేన మండల అధ్యక్షులు, నియోజకవర్గ స్థాయి నాయకులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ ప్రతి మండల అధ్యక్షుడు, అధికారులు సమయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ రహదారి మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా లోపాలు, పాత పైపులైన్ మార్పులు,విద్యుత్ సరఫరాలో అంతరాయం నివారణ,ప్రభుత్వ పాఠశాలల భవనాల మరమ్మతులు, బోధకుల లోపాలు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది ఔషధాల లభ్యత,రైతులకు నీటి వనరుల కల్పన, ఎరువుల మరియు విత్తనాల సరఫరా, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి సమగ్ర సమీక్ష ఈ అంశాలపై మండల అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి సమస్య పరిష్కారానికి గడువు విధించి, ప్రజలకు తక్ష ణ ఫలితాలు అందించాల్సిందిగా స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని అన్నారు. అధికా రులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన ఫలితాలు అందుతాయని అన్నారు. అలాగే పార్టీ నాయకులు ప్రజల సమస్యలను నిరంతరం పర్యవేక్షించి వాటిని తనకు తెలియజే యాలని బాలరాజు అన్నారు. అభివృద్ధి పనులు పూర్తయ్యే వరకు ప్రతి రెండు వారాలకోసారి సమీక్షా సమావేశం కొనసాగుతుందని తెలిపారు. అధికా రులు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు తమ మండలాల్లో జరుగుతున్న పనుల వివరాలను, ఎదురవుతున్న అడ్డంకులను ఎమ్మెల్యే బాలరాజు దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.

# ఉపాధి హామీ పనుల అమలుపై సమీక్ష

### పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** పోలవరం నియోజకవర్గంలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు పరిస్థితులు, పనుల పురోగతిపై పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సమీక్ష సమావేశం క్యాంపు కార్యాలయం లో నిర్వహించారు. ఈ సమావేశంలో డ్వామా ఏపీడీ, పంచాయతీరాజ్ డిఇ, ఏఈలతో పాటు సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఉపాధి హామీ పథకం క్రింద జరుగుతున్న పనుల నాణ్యత, పనుల పూర్తి వేగం, కార్మికులకు సమయానికి కూలి చెల్లింపు వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించారు. పథకం ద్వారా ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి కల్పించేందుకు, అవసరమైన చోట కొత్త పనులు ప్రారంభించేందుకు, పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. అమలులో పారదర్శకత పాటించాలని, గ్రామస్థాయిలో లబ్ధిదారుల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వర్షాకాలం కారణంగా



నిలిచిపోయిన పనులను పరిస్థితులు అనుకూలంగా ఉన్న వెంటనే పునఃప్రారంభించాలని సూచించారు. సమావేశంలో మండలాల వారీగా పనుల వివరాలు సమీక్షించి పథకం సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

# రైతులకు అండగా ఏఎంసి పాలకవర్గం పని చేయాలి





### రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
### – కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం, మేజర్ న్యూస్ :** రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, నూతన పాలకవర్గ సభ్యులు రైతులకు అండగా ఉండాలని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మార్కెట్ యార్డు నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఏఎంసి చైర్మన్ కలిదిండి సుజాత, వైస్ చైర్మన్ బండి రమేష్ కుమార్, సభ్యులు మైగపుల గంగారాం, చింతా కనకయ్య, రంగోల కృష్ణవేణి, గూడూరి దేవి జ్యోతి, ఎద్దు కాంతామణి, మహ్మద్ ఖలీల్, బండి రాజేష్, మోకా శ్రీను, యాతం నాగలక్ష్మి, నెలపాటి అంబోజి, యర్రంశెట్టి వీర బ్రహ్మం, యిర్రింకి సుధ రత్నకుమారి, కిల్లంపూడి రమాదేవ లు బాధ్యతలు చేపట్టారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సంక్షేమం, అభివృద్ధి ఏకకాలంలో అమలు చేస్తున్నారని, రైతుల సంక్షేమం, మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ రైతులకు అండగా ఉండాలని, రైతులకు మేలు జరిగేలా పని చేయాలన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు రెండేళ్ల పాలనలో నిరంతరం కృషి చేయాలన్నారు. రైతులు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా రని లెస్ రైతులకు బంగారు పంట పండేలా కృషి చేయాలని, నియో జకవర్గం రైతులు సంతోషకరంగా ఉండాలన్నారు. టిడిపి పొలిట్ బ్యూరో తోట సీతారామలక్ష్మి, జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవింద రావు మాట్లాడుతూ సభ్యులు అంకితభావంతో పని చేయాలన్నారు.

**రైతులకు అండగా ఉంటా : చైర్మన్ సుజాత, వైస్ చైర్మన్ రమేష్ కుమార్**

రైతులకు 24 గంట అందుబాటులో ఉంటూ వారికి ఏ కష్టం వచ్చినా ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్ర మంత్రి వర్మ, పొలిట్ బ్యూరో సీతారామలక్ష్మి సహకారంతో తన వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## సహకార సంఘాలను బలోపేతం చేసి రైతులకు మేలు చేయాలి

### డిప్యూటీ స్పీకర్,ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు





**పాలకోడేరు, మేజర్‌న్యూస్ :** సహకార సంఘాలకు నూతనంగా ఎన్నికైన త్రిసభ్య కమిటీలు రైతులకు మేలు చేసేలా పథకాలను అమలు చేయాలని డిప్యూటీ స్పీకర్,ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు ఉద్బోదించారు పరపతి సంఘంలో సభ్య కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కలిదిండి కృష్ణంరాజు, ఇతర సభ్యులు కడలి రంగారావు, వీరవల్లి శ్రీనివాస కుమారులచే ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉండి నియోజ కవర్గంలో అతి చిన్న గ్రామమైన పెదపుల్లేరు సొసైటీకి అత్యధిక డిపాజిట్లు ఉన్నాయని మేజర్ అయిన శృంగవృక్షం సొసైటీకి డిపాజిట్లు పెరిగే లా చూడాలని సూచించారు. సన్న, చిన్న కారు రైతులకు పథకాలు అమలు చేసి ఉపయోగ పడాలని కోరారు. అంతకుముందు విస్సా కోడేరు సొసైటీకి ఎంపికైన చైర్మన్ నంబూరు వెంకట రామాంజ నేయ వర్మ, ఇతర సభ్యులు సంగారెడ్డి విజయలక్ష్మి, బైరెడ్డి శ్రీను ల చే ఎం ఎల్ ఏ రఘురామ కృష్ణం రాజు ప్రమాణ స్వీకారం చేయిం చారు. ఈ కార్యక్రమంలో ఉండి నియోజకవర్గం జనసేన కన్వీనర్ జుత్తుగ నాగరాజు,టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల వేతన బకాయిలను తక్షణమే చెల్లించాలి

### రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా




**ఏలూరు, మేజర్ న్యూస్ :**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు 10 వారాలకు పైగా బకాయి పడ్డ వేతనాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రైతు కూలీ సంఘం (ఆంప్ర) జిల్లా నాయకులు మిడియం రవి దొర అధ్యక్షత వహించగా రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీల జీవితాలతో ఆటలాడుకుంటున్నా యని పేర్కొన్నారు. ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు మాట్లాడుతూ పోలవరం మండలంలోని ఆదివాసీ ప్రజలు ఉపాధి కూలీ డబ్బులు రాక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. జిల్లెల్ల గూడెం పంచాయతీలో సుమారు నలభై మూడు లక్షల యాభై వేలు, ప్రగడపల్లి పంచాయతీలో 18 లక్షల 50 వేల రూపాయలు, చేగొండపల్లి పంచాయతీలో 36 లక్షలు, వింజరం పంచాయతీలో సుమారు 46 లక్షలు వరకు వేతనాలు రావాల్సి ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెట్రీ సెల్వి కి, నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమానికి రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి రాజారత్నం ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు కొమరం రామారావు, దాడి రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మార్టేరులో అఖండ భారత దివస్



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మన జాతి గత చరిత్రని, మన సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకందించి జాగృతం చేయడం కొరకు మార్టేరులోని శ్రీ దేవాంగ కళ్యాణ మండపము నందు ఆగస్టు 14 గురువారం సాయంత్రం 5 గంటలకు అఖండ భారత దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గోదావరి విభాగ్ గ్రామ వికాస్ సహ సంయోజక్ చింతాకుల గోపాలకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రాకాలోకం యూట్యూబ్ ఛానల్ ఫౌండర్ కస్తూరి రాకా సుధాకరరావు పాల్గొంటారని వివరించారు.

# ట్రాక్టర్లతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించిన రైతులు





**సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం : ఎమ్మెల్యే కామినేని**

**కైకలూరు, మేజర్‌న్యూస్:** రైతులు ఆనందోత్సాహంతో కొలహలంగా కైకలూరు నడి బొడ్డున భారీగా 300 ట్రాక్టర్లతో కనివిని ఎరుగని రీతిలోభారీ ర్యాలీతో నిర్వహించారు. శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ సారద్యంలో కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నుంచి మార్కెట్ యార్డు వరకు ర్యాలీగా వెళ్లి మార్కెట్ యార్డులో దేశ ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని మాట్లాడుతు అన్ని రంగాల వారి మెప్పు పొందుతు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పదంలో దుసుకుపోతుంది. ప్రతిపక్షాల సైతం సలాం కొట్టేలా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అందుకే ఇది మంచి ప్రభుత్వం అని అన్నారు. ఈ ఒక్క ఈ ఆగస్టు నెలలోనే 5 పధకాలను ప్రవేశ పెట్టిందని అన్నదాత సుఖీభవ, నాయిబ్రాహ్మిణ్ణ సెలూన్లకు, చేనేత మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, చేనేత కారులకు చేనేత ముద్ర పధకం, గీత కార్మికులకు బార్లలో 10శాతం రిజర్వేషన్, మహిళల ఉచిత బస్సు ప్రయాణ పధకాలు అందించారు అని తెలిపారు. ఇంతటి భారీ ర్యాలీ చేసిన ట్రాక్టర్ యజమానులకు రైతులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి అభిమానం ప్రభుత్వంపై ఎప్పుడు ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ ఫోన్లో మాట్లాడి ర్యాలీ నిర్వహించి నాయకులకు పాలాభిషేకం చేసిన రైతులందరికి అభినందనలు తెలిపారు. ఈ ర్యాలీలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు , నియోజకవర్గం టిడిపి కన్వినర్ వీరమల్లు నరసింహారావు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం బృందం నిత్యావసర సరుకులు అందజేత



**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** మేము సైతం బృందం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పేదలకు, ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తాన్ని అంది స్తోంది. ముదినేపల్లి మండలంలోని పెయ్యేరు గ్రామంలో వైఎస్ఆర్ కాలనీలో రావూరి వెంకట్రావు భార్య అమ్మాజీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకున్న బృందం సభ్యులు మొవ్వ ఫణింద్ర నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యం, కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దాకరం సర్పంచ్ జాస్తి రాజా, భూపతి రవీంద్ర, పాస్టర్ ఉచ్చుల విజయ్ కుమార్, మద్దా కోటేశ్వరరావు, నాగదాసి విజయ్ ,బందుల సాగర్, స్పర్జన్ రాజు, బట్టగాని ఏసుదాసు, గంజి ధర్మరాజు, దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు దళిత ఐక్య వేదిక నేత గంటా సుందర కుమార్ మద్దతు



**భీమవరం,మేజర్‌న్యూస్:** మండలంలోని తుందుర్రు గ్రామానికి చెందిన కండవల్లి నిర్మల పోలిన్ అనే గృహిణి తన భర్త కాపురానికి రావడం లేదని, తన బిడ్డను చూడటం లేదని బుధవారం భీమవరం రైల్వే కళ్యాణ మండపం వద్ద తనకు న్యాయం చేయాలని నిరసన ధర్నా నిర్వహించింది. విషయం తెలుసుకున్న దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్ మహిళను పరామర్శించారు. న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్ధనపు మోషే, పాముల నరసింహారావు, ఈది రాజశేఖర్, మద్ద భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలను తలపిస్తున్న రహదారులు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మధ్యాహ్నం నాలుగు గంటల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రహదారులు కాలువలను తలపిస్తున్నాయి. గత ప్రభుత్వ కాలంలో రహదారులకు కనీసం మరమ్మత్తులు చేయకపోవడం కూటమి ప్రభుత్వం వచ్చిన పలుచోట్ల శాశ్వత ప్రాతిపదికన రహదారులు వేసిన పడకని మరికొన్ని ప్రాంతాలలో గోతులు మాత్రమే పూడ్చారు. ఈమధ్య కురుస్తున్న వర్షాలకు ఆ కోతులు కూడా గుంటలుగా మారి రహదారులు ప్రమాద స్థాయికి చేరుకున్నాయి.

ఈ తరుణంలో కాలువలుగా మారిన రహదారుల వల్ల జనజీవనం స్తంభించింది. ఒకవైపు పాఠశాలల నుండి వచ్చే విద్యార్థులు, ఆఫీసు నుండి ఇంటికి వెళ్లే ఉద్యోగులు తీవ్ర అవస్థలకు గురయ్యారు. రానున్న మూడు రోజులలో ఇదే తీరుగా ఉంటుందని వాతావరణ శాఖ ఒకవైపు హెచ్చరిస్తూ ఉంటే, జెండా పండుగ, కృష్ణాష్టమి వేడుకలకు ఈ వర్షం పెద్ద ఆటంకంగా మారిందని పలువురు వాపోతున్నారు.

## సొసైటీ ఛైర్మన్లు ప్రమాణ స్వీకారోత్సవం





ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ సొసైటీలను అభివృద్ధి పథంలో నడిపించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు అన్నారు. మండలంలోని జి కొత్తపల్లి సొసైటీ ఛైర్మన్ గా రేగుంటి రాంబాబు,రామన్నగూడెం సొసైటీ ఛైర్మన్గా బొబ్బ వెంకట రామారావు,లతో ప్రమాణస్వీకారాన్ని చేయించారు. ఛైర్మన్లు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందిస్తూ సహకార సంఘాన్ని అభివృద్ధి చేయటానికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ఛైర్మన్ పోతన ధర్మరాజు, సొసైటీ ఛైర్మన్లు పోలిన శ్రీను, మాసిరెడ్డి హరిబాబు, కొత్తపెల్లి సర్పంచ్ శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, గురజాల చందర్రావు, రేగంటి వెంకటేశ్వరరావు, పాతూరి సహృదయ, ఎలమంచి బాబి, బోట్ల సాయి, మధ్యాహ్నపు దుర్గారావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర 28వ మహాసభ గోడపత్రికలు ఆవిష్కరణ



**ద్వారక తిరుమల, మేజర్‌న్యూస్:** ఒంగోలు పట్టణంలో 23,24,25 తేదీల్లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 28వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గోలిమే బాల యేసు పిలుపునిచ్చారు. ఈ మేరకు ద్వారకాతిరుమల సిపిఐ మండల పార్టీ కార్యాలయం వద్ద మహాసభల గోడపత్రికలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల యేసు మాట్లాడుతూ 23వ తేదీన భారీ ప్రదర్శన,బహిరంగ సభ జరుగుతుందని, పెద్ద సంఖ్యలో ద్వారకాతిరుమల మండలం నుంచి ఒంగోలులో జరగబోయే మహాసభలకు ఊరుకో బండి కుటుంబానికి ఇద్దరు చొప్పున తరలి రావాలని కోరారు. దేశంలో,రాష్ట్రంలో పార్టీ నిర్మాణం, ప్రజా పోరాటాలు, భవిష్యత్ కార్యక్రమం రాష్ట్ర మహాసభల్లో చర్చించి రూపొందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం కార్యదర్శి ఎడ్లపల్లి రమేష్, పెండ్లి భూషణం, చిన్ని కృష్ణ, ఏపూరి రత్తయ్య, ఏపూరి గిరి, ఎడ్లపల్లి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం నేత నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన సొసైటీ ఛైర్మన్‌లు





**నర్సాపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ను ఇటీవల సహకార సంఘాలకు ఛైర్మన్లు గానియమితులైన అధికారి అనంతరామారావు, గుబ్బలవీర స్వామిలు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం నాయుడు నివాసంలో నరసాపురం సహకార సంఘానికి ఛైర్మన్గా నియమించబడిన అధికారి అనంతరామారావు, ఎల్బీచర్ల సొసైటీకి ఛైర్మన్గా నియమితులైన గుబ్బల వీరాస్వామి పుష్ప గుచ్చాలు అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితో కొద్దిసేపు నాయుడు మాట్లాడారు. వీరు ఇరువురిని సాలు వాలతో సత్కరించారు. ఇదిలా ఉండగా వైయస్ పాలెం మాజీ సర్పంచ్ కోనపరెడ్డి వీర వెంకట విజయ రంగారావు పట్టణంలో పలు సమస్యలను నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ధర్భరేవు పంట కాలువ, శేషవతారం కాలవ గట్లపై ఆక్రమణల తొలగింపు, శివారు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు వెళ్లే సౌకర్యం తదితర అంశాలను నాయుడు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లాలని రంగారావు కోరారు.

# ఇష్టపడి చదవగలిగితే భవిష్యత్తు బంగారం






**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మండలం పెద్ద తాడేపల్లి లోని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్. మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం అయ్యాయి. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశాలు తీసుకుని శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో చేరిన విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులను బుధవారం ప్రారంభించారు. కళాశాలలో బుధవారం నిర్వహించిన తరగతుల ప్రారంభోత్సవం, ఓరియంటేషన్ కార్యక్రమంలో కళాశాల పాలక వర్గ అధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా కళాశాల పాలక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ,చలంచర్ల సుబ్బారావులు మాట్లాడుతూ 2001 వ సంవత్సరంలో ప్రారంభించబడిన కళాశాల 25 సం.లు పూర్తి చేసుకుని రజతోత్సవ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని ఈ సంవత్సరం జాయిన్ అయిన విద్యార్థులు సిల్వర్ జూబ్లీ బ్యాచ్ స్టూడెంట్స్ అవుతారని తెలిపారు. ఇంజనీరింగ్ ను ఇష్టపడి చదవగలిగితే భవిష్యత్తు బంగారం అవుతుందని, అవకాశాలకు కొదవ ఉండదని వచ్చిన అవకాశాన్ని విద్యార్థులు ఎంత వరకు ఉపయోగించుకున్నారు అన్నదే మీ భవిష్యత్తుని నిర్ణయిస్తుందని తెలుసుకోవాలన్నారు. కళాశాల పాలక వర్గ ఉపాధ్యక్షులు కోట్ల వెంకట రామకృష్ణారావు, కోశాధికారి పేరూరి బాల కాశయ్య, మిగిలిన పాలక వర్గ సభ్యులు, టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకర్ రావు తదితరులు ప్రసంగించారు.

# ఉచిత విద్యుత్ ప్రకటించటం హర్షణీయం






చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోకి పాలాభిషేకం

**కృతజ్ఞతలు తెలిపిన నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు**

**కైకలూరు, మేజర్‌న్యూస్ :** సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ప్రకటనపై కైకలూరు నియోజకవర్గం నాయి బ్రాహ్మణులు హర్షం. ఎలక్షన్ క్యాంపెనింగ్ లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఇచ్చిన హామీ మేరకు నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రకటించిన విధంగా అమలు చేయడం బట్టి నియోజకవర్గం సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి . స్థానిక శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు ఆధ్వర్యంలో స్థానిక ట్రావెలర్స్ బంగాళ వద్ద నుండి తాలూకా సెంటర్లోనే ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. డైరెక్టర్ లంక రత్నారావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంఘాలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో 70 వేలకు పైగా సెలూన్ షాపులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రకటించటం హర్షణీయమని అన్నారు. 1983లో నందమూరి తారక రామారావు హయాంలో నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ని ఏర్పాటు చేశారు. అనంతరం కూటమి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ నాయకత్వం నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ని ఏర్పాటు చేయడం చాలా సంతోషమని కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అన్నారు. అంతేకాకుండా షాప్‌లో పనిచేసే వ్యక్తులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇచ్చేలాగా ఏర్పాటు చేస్తామని, నాయి బ్రాహ్మణులకు సమాజంలో ఆత్మగౌరవం పెరిగే దిశగా చట్టసభల్లో కూడా అవకాశం దక్కుతుందని త్వరలోనే ఎమ్మెల్సీ కూడా అవకాశం వస్తుందని భరోసా కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీని తనిఖీ చేసిన వ్యవసాయ సంచాలకులు



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** సహాయ వ్యవసాయ సంచాలకులు పి వి విఎస్‌వీ ప్రసాద్ బుధవారం మండలంలోని సీతారాంపురం పి.ఎ.సి.ఎస్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంను ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ ఉన్నటువంటి ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు.ప్రస్తుత యూరియా నిలువలు సొసైటీ నందు ఉన్నప్పటికీ రైతులు ఎవరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో సక్రమంగా రైతులకు అందించాలని రైతులు తాము సాగు చేసే పంటలకు యూరియాని రెండు నుంచి మూడు మోతాదుల్లో వేస్తారు ఇందుకు ఒకేసారి యూరియాని అధిక మొత్తంలో కొనుగోలు చేసి నిలవలు ఉంచుకోవడం మంచిది కాదని యూరియ మండలంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నందు అందుబాటులో ఉన్నాయని అన్నారు.మొగల్తూరు మండల వ్యవసాయ అధికారి ఎస్ అబ్దుల్ రహీం, వ్యవసాయ విస్తరణ అధికారి ఇబ్బ లక్ష్మీనారాయణ సొసైటీ సెక్రటరీ, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విద్యార్థులకు అవగాహన సదస్సు




**నర్సాపురంరూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారామపురం లోగల స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని మొదటి సంవత్సరం బి.టెక్ విద్యార్థులకు అవగాహన సదస్సులో భాగంగా 3వ రోజు బుధవారం ప్రముఖ లైఫ్ స్కిల్స్ ట్రైనర్స్ డాక్టర్ కృష్ణ చింతల వివి, రాధా చింతలచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విద్యార్థులకు " ఇంజనీరింగ్ ఎసెన్షియల్స్ " మీద అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులచే ఆహ్లాదకరమైన ఆటలు ఆడించారు. వాటితో విద్యార్థులలో టీం వర్క్ యొక్క ఆవశ్యకతను తెలియ జేశారు.ఈ కార్యక్రమములో కళాశాల చైర్మన్ కె.వి.సత్య నారాయణ ,కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డా.ఎస్. సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ గోపీచంద్, హెచ్.ఒ.డి.వి.స్వామినాదం,ఉపాధ్యాయులు,విద్యార్థులుపాల్గొన్నారు.సదస్సు అనంతరం అతిధులను యాజమాన్యం తరఫున సత్కరించారు.

## తూర్పు విప్పర్రు సొసైటీ పాలకవర్గం పదవీ స్వీకారం



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** తూర్పు విప్పర్రు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అభివృద్ధి చేయడంలో శక్తివంచన లేకుండా పనిచేస్తామని తూర్పు విప్పర్రు సొసైటీ నూతన చైర్ పర్సన్ ఆకేటి కాశీ అన్నారు.ఆకేటి కాశీ చైర్పర్సన్, గొల్లకోటి నాగరాజు మెంబర్, మామిడిశెట్టి వెంకట కృష్ణ మెంబర్ ప్రమాణ స్వీకరోత్సవం ఘనంగా నిర్వహించారు.బుధవారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో చైర్మన్ కాశీ మాట్లాడారు. శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ చిత్తశుద్ధితో సొసైటీ పాలకవర్గాన్ని నియమించడం హర్ష నియమన్నారు. పనిచేసేవారికే పదవులు ఇవ్వడం టీడీపీ కే సాధ్యమన్నారు.కార్యక్రమంలోసర్పంచ్ తమ్మిశెట్టి సత్యనారాయణ,మాజీ సర్పంచ్ ఆకేటి నర్సింహారావు, కార్యదర్శి కోనా సత్యనారాయణ, జనసేన నాయకులు కటికిరెడ్డి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు సాక రామాంజనేయులు, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కూరపాటి వారి వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి టౌన్ వైఎస్ఆర్సిపి వీరాభిమాని కూరపాటి ముసలయ్య కుమారుడు వివాహం సందర్భంగా బుధవారం నూజివీడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పాల్గొని పెళ్లి కుమారుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి మచ్చ హరిబాబు, జడ్పిటిసి పిన్ని బోయిన వీరబాబు,, ఎంపీటీసీ సాదం గోపి, మాజీ ఎంపీటీసీ నక్కనబోయిన పండు, ప్రదీప్,రవి శేఖర్,చిమట శీను, హనుమంతరావు తదితర వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిమహిళా సమైక్య సభ్యులు పరిశ్రమల స్థాపన ద్వారా ఆర్థికపురోభివృద్ధి సాధించాలి





శాసనసభ ఉప సభాపతి కనుమూరి, జిల్లా కలెక్టర్ నాగరాణి

**ఉండి,మేజర్‌న్యూస్:** ఉండి మండలం మహాదేవపట్నంలో బుధవారం మహంకాళమ్మ స్వయం సహాయక సంఘంకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ పిఎంఎఫ్ఎంఈ పథకం ద్వారా రూ. 8.75 లక్షల సబ్సిడీతో మంజూరుచేసిన రూ. 25 లక్షల వ్యయంతో నెలకొల్పిన స్లో బీన్ చాక్లెట్ ఫ్యాక్టరీని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఎటువంటి రసాయనాలు కలపకుండా తయారుచేసే చాక్లెట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. చక్కటి నిద్రను కలిగిస్తాయని పరిశోధనలో తెలిందన్నారు. ఎంటువంటి రసాయనాలు కలపని నేచురల్ చాక్లెట్స్ నేడు ప్రారంభించిన "స్లో బీన్‌చాక్లెట్ ఫ్యాక్టరీ"లో తయారు అవుతున్నాయన్నారు. మన జిల్లాలో తాడేపల్లిగూడెం ప్రాంతంలో కోకో సాగుఅవుతున్నదని, కోకో రైతులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఫ్యాక్టరీ నిర్వాహకులతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడి చాక్లెట్ల తయారీ విధానం, వినియోగించే ముడి సరుకులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కొబ్బరి పాలు, బెల్లం, కోకో బీన్స్ పదార్థాలు మాత్రమే వినియోగించి చాక్లెట్లు తయారు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సీఎం ఎంఎస్ఎస్ వేణుగోపాల్, మహంకాళమ్మ ఎస్ హెచ్ జి గ్రూపు నిర్వాహకరాలు కవురు నవ్యశ్రీ, మండల సమైక్య అధ్యక్షురాలు కె.జయలక్ష్మి, ఏ.పీ.ఎఫ్. పి.సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రభాకర్, ఏపీ ఈపీడీసీఎల్ సిజిఆర్ఎఫ్ చైర్మన్ పి.సత్య నారాయణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, ఎంపీడీవో ఎం వి ఎస్ ఎస్ శ్రీనివాస్, స్థానిక నాయకులు జుత్తిగ నాగరాజు, ఎస్ హెచ్ జి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ 13వ వార్డులోరూ 6, లక్షల 30 వేలతో నిర్మించే డ్రైన్ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలువల శుభ్రత, నీటి నిల్వ సమస్యల నివారణ, వర్షాకాలంలో మునిసిపల్ ప్రాంత ప్రజలకు కలిగే ఇబ్బందులను తగ్గించడం లక్ష్యం అన్నారు.ఈ ప్రాజెక్టు అమలుతో స్థానిక ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం, ఆరోగ్యకరమైన జీవన వాతావరణం కలుగుతాయి అన్నారు. ప్రజల అవసరాలను, సమస్యలను అర్థం చేసుకుని, సకాలంలో పరిష్కారం చేందుకు మేము కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ యం అంజయ్య , కౌన్సిలర్ తోటా అరుణ,ఆకన చంద్రశేఖర్ ,నిప్పులేటి తారకరామారావు, బందెల రవీంద్ర, గాది అధిబాబు,బొమ్మిడి కృష్ణమూర్తి ,మాదం వాసు, సలీం నియోజవర్గ జనసేన, టిడిపి,బిజెపి నాయకులు జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడిన ఇద్దరు యువకులు

## రిమాండ్‌కు తరలింపు



**మండవల్లి/కైకలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పి ఆదేశాలతో డి.ఎస్.పి పర్యవేక్షణలో కైకలూరు రూరల్ సర్కిల్ సీఐ రవికుమార్ ఎస్సై రామచంద్రరావు రాబట్టిన సమాచారం మేరకు వారి సిబ్బందితో కలిసి మండవల్లి మండలం చావలిపాడు గ్రామ శివారులో ఉన్న ఖాళీ ప్రదేశంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేశారు. పట్టుబడిన ముద్దాయిల వివరాలు ఏ , వన్ షేక్ ఫారుద్ అబ్బాస్ తండ్రి జానీ భాష అనే 22 ఏళ్ళ యువకుడు కైకలూరు వెలమ పేటకు చెందిన వ్యక్తి.ఇతను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం వరకు చదివి ప్రస్తుతం మానేసినాడు గంజాయి తాగటానికి అలవాటు పడి గంజాయిని విక్రయిస్తూ గతంలో విశాఖ జిల్లా పెందుర్తి పోలీసులకు 2023లో పట్టుబడి జైలకు వెళ్ళినాడు ఇతను ఎటువంటి పని గానీ ఉద్యోగం గానీ చేయకుండా చెడు అలవాటులకు అలవాటు పడి తన స్నేహితులతో కలిసి మరల గంజాయి విక్రయిస్తున్నాడు. ఎలికే రాజేష్( తండ్రి) గోపాలకృష్ణ అనే 21ఏళ్ల ముదినేపల్లి మండలం దేవపూడి గ్రామానికి చెందిన వ్యక్తి ప్రస్తుతం కలిదిండి మండలం చైతన్య పురం గ్రామంలో ఉంటున్నాడు.

ఇతను డిగ్రీ మొదటి సంవత్సరం చదివి మానివేసి గంజాయి తాగటానికి అలవాటు పడి గంజాయి మత్తులో కోరుకొల్లు గ్రామంలో ఒక వ్యక్తిని కొట్టగా కలిదిండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని పోలీసులు తెలిపారు. ఇతను ఎటువంటి పని గానీ ఉద్యోగముగాని చేయకుండా చెడు అలవాటులకు అలవాటు పడి తన స్నేహితులతో కలిసి మరల గంజాయి విక్రయిస్తున్నాడు. ఈ ఇద్దరు ముద్దాయిలు గత కొంత కాలం నుండి గంజాయి తాగటానికి అలవాటు పడి ఒరిస్సా రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని సాధువుల వద్ద గంజాయి కొనుగోలు చేసి ఇద్దరు కలిసి బస్టాండ్, రైల్వే స్టేషన్లలో, చుట్టుపక్కల గ్రామాల్లో గుర్తుతెలియని వ్యక్తులకు అమ్ముతున్నట్టు కైకలూరు పోలీసులకు సమాచారం అందింది. ఎస్సై వారిని గంజాయితో పట్టు కొని వారి వద్ద నుండి మొత్తం 755 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు.

## 15 సంవత్సరాలుగా 100 మంది జంటలకు బంగారు సూత్రాలు బహుకరణ



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందినగాదె ప్రకాశరావు పేద ఆర్యవైశ్యుల వివాహ సమయంలో బంగారపు మంగళసూత్రాలు బహుమతిగా ఇవ్వటం ఆనవాయితీగా కొనసాగుతుంది. బుధవారం పాలకొల్లు చెందిన శ్రీకాకుళపు నరసింహ రావు కుమార్తె వివాహ సందర్భంగా వారికి గాదే ప్రకాష్ రావు దంపతులు,వాసవి క్లబ్ సభ్యులు మంగళ సూత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పేద ఆర్యవైశ్యులకు వివాహ సమయంలో మంగళసూత్రాలను అందజేస్తున్నానని అన్నారు. ఈ విధంగా చేయడం చాలా ఆనందంగా ఉందని సుమారుగా 100 మందికి పైగా దంపతులకు మంగళసూత్రాలను అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు నూలి శ్రీనివాస్, సెక్రటరీ కంచర్ల బాబ్జి, కోశాధికారి కోట్ల బాలకృష్ణ,వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సిసి ఫుటేజ్ ఆధారంగా ఆటోలో పోగొట్టుకున్న పర్స్ తిరిగి అప్పగించిన పోలీసులు



కైకలూరు, మేజర్‌న్యూస్: మంగళవారం రాత్రి సుమారు 9.50 గంటల సమయంలో, కైకలూరు మండలం భుజబలపట్నం గ్రామానికి చెందిన షేక్ జ్యోతి అనే 26 సంవత్సరాల యువతి కైకలూరు టౌన్‌లోని వెంకటరమణ థియేటర్ ఎదుట ఆగి ఉన్న ఆటోలో ప్రయాణిస్తుండగా, తన పర్స్ ఆటోలో మర్చిపోయారు. పర్స్‌లో రూ.13 వేల నగదు, డెబిట్ కార్డు, పాన్ కార్డు, ఏటీఎం కార్డులు, ఇతర విలువైన పత్రాలు ఉన్నాయి. ఏమి చేయాలో తెలియక ఆందోళన చెందిన బాధితురాలు వెంటనే టౌన్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు. టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఎస్ఐ శ్రీనివాస్ స్పందించి గస్తీ చర్యలు ప్రారంభించారు. కానిస్టేబుల్ కె. నాగార్జున సహకారంతో సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా ఆ ఆటోను గుర్తించారు. సంబంధిత ఆటోను ఆపి పరిశీలించగా, పర్స్ సురక్షితంగా దొరికింది. తరువాత పోలీసులు పర్స్‌లోని మొత్తం నగదు, పత్రాలను సురక్షితంగా బాధితురాలికి అందచేసిన విషయంపై బాధితురాలు పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# మాదక ద్రవ్యాలతో అనర్ధాలను కొని తెచ్చు కోవడమే



పెనుమంత్ర, మేజర్ న్యూస్ :మాదక ద్రవ్యాలు వినియోగించడం ద్వారా అనర్ధాలను కొని తెచ్చు కోవడమే నని స్ధానిక ఆర్. ఏ. జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్. ఎం. లింగం శారద అన్నారు.ఈరోజుబుధవారం స్కూల్ లో జరిగిన కార్యక్రమం కు ఆమెఅధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా విద్యార్ధుల కు మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్ధాలను గురించి అవగాహన కల్పించారు.మత్తు పదార్ధాలు వాడడం ప్రమాదకరమైన వ్యసనం వీటి వాడకం వల్ల ఊపిరితిత్తులు మూత్రపిండాలు కిడ్నీ టీ.బి క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు.మత్తు పదార్ధాలు మొదట సరదా కోసం అలవాటు చేసుకుని వాటికి బానిసలు అవుతున్నారని, మత్తు పదార్ధాలకు చాలా చిన్న వయసు పిల్లలు అలవాటు పడడం అనేది చాలా బాధాకరమైన విషయమని అన్నారు.

మత్తు పదార్ధాలు సేవించేవారు సామాజిక సంబంధాలు కోల్పోతారని, సన్నిహితులకు దూరంగా గడుపుతారని, కోపంగా ఉంటూ తరచూ ఉద్రేకానికి గురవుతూ వారిలో వారే మాట్లాడుకుంటారుఒంటరిగా ఉండడం ఆలస్యంగా నిద్రపోవడం ఆలస్యంగా లేవడం కళ్ళలోకి నేరుగా చూడకుండా దిక్కులు చూస్తూ మాట్లాడం వంటి లక్షణాలు ఉంటాయని పేర్కొన్నారు.అందరూ కూడా మత్తుపదార్ధాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు తమకు ఆసక్తి ఉన్న విషయాలపై దృష్టి పెట్టి, వాటిని సాధన చేసి మంచి పౌరులుగా ఎదగాలని కోరారు.మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని చెబుతూ పిల్లలందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఏ కృష్ణకుమారి డిప్యూటీ తహసిల్దార్ ఏలియమ్మ, ఎంఈఓ యు.నాగేశ్వరరావు గ ఏఎస్ఐ ఎన్ సత్యనారాయణ, సూపర్వైజర్ ఎస్ వెంకటలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విష్ణు ఇన్స్టిట్యూట్లో ఉత్సాహంగా తిరంగ ర్యాలీ




**భీమవరం, మేజర్ న్యూస్ :**భీమవరంలోని విష్ణు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్)లో బుధవారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.వి. రాజు ఫౌండేషన్ శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. మంగం వేణు మాట్లాడుతూ, “తిరంగం మన దేశ గౌరవానికీ, ఐక్యతకూ ప్రతీక. యువత ఈ విలువలను కాపాడుతూ దేశ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలి” అని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. శ్రీలక్ష్మి మాట్లాడుతూ, “జాతీయ పతాకం మన గర్వకారణం. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలి” అని పేర్కొన్నారు.ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. గంగరాజు మాట్లాడుతూ, జాతీయ పతాకం ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు, పౌరుల బాధ్యతలను యువత సమాజానికి తెలియజేయడం అవసరమని చెప్పారు. ర్యాలీ సందర్భంగా విద్యార్థులు జాతీయ జెండాను ఎత్తిపట్టి “జై హింద్”, “వందే మాతరం” నినాదాలతో దేశభక్తి ఉత్సాహాన్ని ప్రదర్శించారు.

ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, విభాగాధిపతులు, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్లు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఈ తిరంగ ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది.

## మంచి చరిత్ర కలిగిన వెలగలేరు సోసైటీ ప్రగతికి కృషి

### నూతన చైర్మన్ నాగేశ్వరరావు



**పెనుమంత్ర, మేజర్‌న్యూస్ :**వ్యవసాయ పరపతి సంఘాల్లో వెలగలేరు సోసైటీ వెలుగుల కోసం నూతన త్రి సభ్య కమిటీ కృషి చేయాలని ఆచంట నియోజకవర్గం దేశం పార్టీ యువనేత పితాని వెంకట్ అన్నారు.బుధవారం మధ్యాహ్నం మండలంలోని వెలగలేరు పి.ఏ.సి.ఎస్. నూతనత్రి సభ్య ప్రమాణ స్వీకారకార్యక్రమం సొసైటీ భవన ప్రాంగణంలో జిరిగింది.ఈ సభ లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.సోసైటీ చైర్మన్‌గా బొక్కా నాగేశ్వరరావు, సభ్యులు గా మల్లిడి మీరా రెడ్డి, చిర్ల నాగేశ్వరరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. మంచి చరిత్ర కలిగిన వెలగలేరు సోసైటీ ప్రగతికి సభ్యుల సహకాం %శీ%తో కృషి చేస్తానని చైర్మన్ నాగేశ్వరరావు అన్నారు.ఈ కార్యక్రమం లో టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, కార్యదర్శి గూడూరి మురళి మోహన్, క్లస్టర్ ఇంచార్జులు కర్రి అచ్యుత్ రామారెడ్డి,చింతపల్లి రామకృష్ణ, నెగ్గిపూడి టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు చిర్ల బాలాజీ రెడ్డి,కట్టా వెంకట రమణ,తేతలి రాజారెడ్డి, పులగం శ్రీనివాసరెడ్డి, కూటమి పార్టీల నాయకులు, రైతు సభ్యులు పాల్గొన్నారు.

## దంచి కొడుతున్న భారీ వర్షం



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** బుధ వారం సాయంత్రం ఒక్కసారిగా భారీగా వర్షం కురిసి జనజీ వనాన్ని అంతరాయం కల్పించింది. అనేక చోట్ల డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి రోడ్లపైకి మురుగునీరు ప్రవహించడటంతో భక్తులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం కారణంగా మాతా,శిశు మరణాలు సంభవించ కూడదు





**అలా జరిగితే సంబంధిత వైద్యులు, వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు**
**మాతా, శిశు మరణాలపై వైద్యాధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో వైద్యులు, సిబ్బంది కారణంగా మాతా, శిశు మరణాలు సంభవిస్తే, సదరు వైద్యులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు.స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం జిల్లా మాతా, శిశు మరణాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత ఏప్రిల్ నుండి జూన్ వరకు మూడు నెలల సమయంలో జిల్లాలో సంభవించిన మాతా, శిశు మరణాలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏతల్లీ జన్మనిస్తూ మరణించ కూడదు, ఏ బిడ్డా జన్మిస్తూ మరణించకూడదనే లక్ష్యంతో వైద్యాధికారులు పనిచేయాలన్నారు. గత ఏప్రిల్ నుండి జూన్ వరకు మూడు నెలల కాలంలో జిల్లాలో 3 మాతా మరణాలు, 54 శిశు మరణాలు సంభవించాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. రక్తహీనత, పౌష్టికాహార లోపం, వివిధ ఆరోగ్య సమస్యల కారణంగా మాతా, శిశు మరణాలు సంభవిస్తుంటాయని, ఆలా జరగకుండా మహిళ గర్భందాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేవరకు ప్రతి ఆశా, ఆరోగ్యకార్యకర్త, హెల్త్ సూపర్ వైజర్ నిరంతరం వారికి అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ఆరోగ్య వివరాలు సేకరించాలన్నారు. అలాగే ఐసిడిఎస్ సిబ్బంది పౌష్టికాహారం అందిస్తూ రక్తహీనత లేకుండా చూచుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా నమోదైన గర్భిణులకు ముఖ్యంగా హైరిస్క్ గర్భిణీలకు కౌన్సిలింగ్ నిర్వహించాల న్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని,రక్తహీనతతో బాధపడేవారిపై ప్రత్యేకదృష్టి సారించల న్నారు. హై రిస్క్ కేసులను సమీపంలోని మంచి సిహెచ్ సి లేదా ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. బరువు ఎక్కువవున్న(ఓబిసిటి) గర్భిణీల విషయంలో బరువు తగ్గేలా అవగాహన పరచాలన్నారు. ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రివెంటబుల్ మరణాలు సంభవించిన సందర్బాల్లో సీనియర్ వైద్యాధికారులతో విచారణచేసి కేసు స్టడీ చేయాలన్నారు. గర్భిణీలకు ప్రసవం అయ్యేవరకు మంచి పౌష్టికాహారాన్ని అందించడంతో పాటు, గర్భిణీలకు, పుట్టిన పిల్లలకు నిర్దేశించిన సమయంలో వ్యాధినిరోధక టీకాలు వేయించాలన్నారు. సమావేశంలో డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్ కుమార్, డిఎంహెచ్ఓ డా.పి.జె.అమృతం, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో–ఆర్డినేటర్ డా.రాజీవ్, ఐసిడిఎస్ పిడి పి.శారద, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, పలువురు మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## వర్షంలోనూ నూతన ఉత్సాహంతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్**



**కైకలూరు, మేజర్న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అదేశానుసారం ఈనెల 15న 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ జాతీయ జెండాలతో స్థానిక ట్రావెలర్స్ బంగ్లా వద్ద నుండి మార్కెట్ యార్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా కామినేని మాట్లాడుతు ప్రతి దేశ పౌరుడి ఇంటి పైన మన జాతీయ జెండా త్రివర్ణ పతాకం ఎగురావేయ్యాలని పిలుపునిచ్చారు. మన దేశ గౌరవం మన చేతుల్లోనే ఉంది అని దానిని ఎవరు అగౌరవ పరచకుండా ఉండాలని అన్నారు. భారతదేశం అన్ని రంగాల్లోను అగ్రగామిగా అభివృద్ధి చెందుతుంది అని ఉదాహరణకి ఇటీవల జరిగిన పెహల్గామ్ దాడికి ప్రతి దాడిగా ఆపరేషన్ సిందూర్ ని మనం గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఆగష్టు 15న 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా ప్రతి ఒక్కరు ఇంటి పై త్రివర్ణ పథాకాన్నీ ఎగురవేసి గౌరవ వందనం చెయ్యాలని అన్నారు. జోరు వర్షంలోనూ ఈ ర్యాలీలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు,ప్రైవేట్ పాఠశాల, కళాశాలల ఉపాధ్యాయులు, ప్రభుత్వం అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్**





**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:**సొసైటీలు, ముఖ్యంగా వ్యవసాయ పరపతి సంఘాలు, రైతులకు అండగా ఉండాలని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా చూడాలని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పెదతాడేపల్లి సొసైటీ త్రీ మెన్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది.రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు భవన నిర్మాణ కార్మికుల చైర్మన్ బిజెపి ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ పాల్గొన్నారు. పరిమి వెంకట కృష్ణ పెద్ద తాడేపల్లి సొసైటీ చైర్ పర్సన్ , ముప్పా సత్యనారాయణ, ఉండవల్లి వెంకటేశ్వరరావు పర్సన్స్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఆరుగొలను సొసైటీ చైర్ పర్సన్ ఉప్పలపాటి వీర వెంకట సత్యనారాయణ, పర్సన్స్ మద్దిన శెట్టి సూర్యనారాయణ మైనం శ్రీనివాస్ అడపా ప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. అల్లంపురం సొసైటీ చైర్మన్ గా పారిచర్ల ప్రసాద్, రాయిపు రెడ్డి మారుతి, గుణ్ణం సుబ్రహ్మణ్యం, ప్రమాణ స్వీకారం చేశారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం రూరల్ మండలం వివిధ గ్రామాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 7,99,707 ల ఆర్థిక సహాయాన్ని బొలిశెట్టి శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు నూతనంగా ఎంపికైన అధ్యక్షులు, సభ్యులు సొసైటీ పరిధిలోని రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ సేవలందించాలని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులు కష్టాల పాలై కంటతడి పెట్టారని, నేడు కూటమి ప్రభుత్వంలో అటువంటి పరిస్థితి రైతులకు రానీయకుండా చూడవలసిన బాధ్యత సొసైటీలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి ఫలితంగా సొసైటీలు ద్వారా రైతులకు పరిపూర్ణ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు తెలిపారు. క్రిమినల్ కేసులతో నిండా మునిగిన వ్యక్తికి ముఖ్యమంత్రి హోదా కేటాయిస్తే ప్రజలను మోసం చేశారని అన్నారు. ప్రస్తుత జడ్పిటిసి ఎన్నికలలో సైతం వైసీపీ తుడిచి పెట్టుకుపోయిందని అన్నారు. అమెరికా ట్రంపుని సైతం భయపెట్టిన భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతుల పాలిట కల్పతరువు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు భారీ వర్షాల కారణంగా అన్ని విద్యాసంస్థలకు సెలవు

**భీమవరం, మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా 14వ తేదీ గురువారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడనున్న కారణంగా రానున్న 48 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో నేడు, రేపు జిల్లాలో పలుచోట్ల అతిభారీ వర్షాలు కురువనున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, అంగన్వాడి సెంటర్స్, పాఠశాలలు, కళాశాలలకు రేపు 14వ తేదీ గురువారం సెలవును ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా యంత్రాంగం ఆదేశాలను ప్రైవేటు విద్యాసంస్థలు తప్పకుండా పాటించాలని, లేనిపక్షంలో చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు.

## సంక్షేమ కార్యక్రమాలు పేదల ఇళ్లకు చేర్చడమే ప్రభుత్వ ఉద్దేశం

**ఎమ్మెల్యే చింతమనేని**





**పెదవేగి,మేజర్న్యూస్ :**ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వారి ఇంటి వద్దకే అందేలా చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు మరింత అండగా నిలుస్తుంది అనే విషయాన్ని ఆచరణలో నిరూపిస్తుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ పెదవేగి మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరు చేయించి చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి ప్రభాకర్ చెకులు అందజేశారు. పెదవేగి మండలం వేగివాడ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాధు సాయి అనే వ్యక్తికి 43 వేల రూపాయల సీఎంఆర్ చెక్కును, చక్రాయగూడెం గ్రామంలో జుత్తిగ శ్రీరామమూర్తి కుటుంబానికి 1 లక్ష 6 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంజూరు చేయించి దాన్ని స్వయంగా వారి ఇంటికి తీసుకెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా చెక్కుల అందుకున్న లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అధికారులు, స్థానిక నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించడం లేదు

**డిఆర్డిఏ పీడికి శృంగ వృక్షం సర్పంచ్ ఫిర్యాదు**



**పాలకోడెరు,మేజర్ న్యూస్:**డ్వాక్రా మహిళలకు రుణాలిచ్చే కార్యక్రమానికి తనను పిలవలేదని, ప్రోటోకాల్ పాటించడం లేదని శృంగవృక్షం గ్రామ సర్పంచ్ జంగం సూరి బాబు డి ఆర్ డి ఏ పీడీ వేణు గోపాల్కు ఫిర్యాదు చేశారు.బుధవారం శృంగవృక్షం గ్రామంలో 150 మందికి చిరు వ్యాపారస్థులకు రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తనను ఈ కార్యక్రమానికి పిలవలేదని, అన్నారు.ఇకముందు ఇలాంటివి జరగకుండా చూస్తానని పీడీ సర్ది చెప్పారు.